క్లుప్తంగా

మినరల్ వాటర్ క్యాన్‌లు వితరణ



వాటర్ క్యాన్‌లు అందజేస్తున్న సంఘం సభ్యులు

టెక్కలి: అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 108 అంబులెన్స్‌లకు మినరల్ వాటర్ క్యాన్‌లను బుధవారం వితరణగా అందజేశారు. సంఘం సభ్యుడు ధర్మవరపు పూర్ణాచారి నేతృత్వంలో వాటర్ క్యాన్‌లతో పాటు మినరల్ వాటర్‌ను అందజేశారు. వీటితో పాటు పట్టణంలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్, పాత బస్టాండ్ ఆటోస్టాండ్‌కు తన వంతు సాయంగా ఈ క్యాన్‌లను అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌తో పాటు ఎస్.సింహాచలం, డి.శైలజ, ఎం.దుర్గారావు, బి.రాము, వి.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కన్వీనర్‌గా కన్నారావు



మందస: భారతీయ జనతా పార్టీ పలాస నియోజకవర్గం కన్వీనర్‌గా కొర్ల కన్నారావు నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కన్వీనర్లు, కో–కన్వీనర్ల నియామకంలో భాగంగా కన్నారావును ఆ పార్టీ అధిష్టానం నియమించింది. మండలంలోని బిన్నళమదనాపురం పంచాయతీ వెంకటవరదరాజపురం గ్రామానికి చెందిన కన్నారావుకు రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు నుంచి ఉత్తర్వులు అందినట్లు బుధవారం తెలిపారు. కన్నారావును బీజేపీ నాయకులు అభినందించారు.

ఉత్సవాలకు అంకురార్పణ



ఉత్సవాలకు విరాళాలు అందజేస్తున్న దృశ్యం

మందస: రాజుల కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న మేజర్ పంచాయతీ మందస గ్రామదేవత అన్నపూర్ణమ్మ తల్లి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ప్రతీ ఐదేళ్లకోసారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అమ్మవారి సంబరాల నిర్వహణకు దాతలు ముందుకు వస్తున్నారు. అగ్ని గంగమ్మ సంస్థల నిర్వాహకులు మోణంగి తాతారావు, నాగేశ్వరరావు, మధుబాబులు రూ.50 వేలు బుధవారం అందజేశారు. అలాగే వడ్డి అమ్మన్న రూ.50 వేలు, వడ్డి రామకృష్ణ రూ.50 వేలు విరాళంగా అందించారు. దాతలకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏజీపీగా కృష్ణారావు



కృష్ణారావు

టెక్కలి రూరల్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ(ప్రభుత్వ న్యాయవాది)గా మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన గురుబెల్లి కృష్ణారావు బుధవారం కోర్టులో బాధ్యతలు చేపట్టారు. ఈయన గత కొంతకాలంగా టెక్కలి కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. తనకు ఏజీపీగా అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ దువ్వాడ వాణిలకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

అంకితభావంతో విద్యనభ్యసించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు

మందస: విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు సూచించారు. కళాశాల విద్యార్థులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఫలితాలు ఎంతో మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీవో టి.మురళీకృష్ణ, ఇన్విజిలేటర్ ప్రభాకర్‌పట్నాయిక్, కస్టోడియన్లు బొడ్డు ప్రవీణ్‌కుమార్, ఎల్.సోమేశ్వరరావు, అధ్యాపకులు ఎస్.లీలావతి, ఎన్.నాగభూషణ, ఎన్.సంగీత, ఎస్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా దేవరాజ్ రెడ్డి

ఇచ్ఛాపురం: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్.దేవరాజ్ ఎన్నికయ్యారు. కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక ప్రక్రియ బుధవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్‌సీహెచ్ సాహు, కోశాధికారిగా ప్రేమలతాదేవిలను ఎన్నుకున్నారు.

ఆసరాతో మహిళలకు భరోసా

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- ఘనంగా ఆసరా సంబరాలు

సంతబొమ్మాళి: వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళలకు కొండత ఆర్థిక భరోసా కలుగుతోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా సంబరాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలందరూ మద్దతివ్వాలని కోరారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, స్థానిక జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నక్క చింతామణి, పి.తులసమ్మ, ఎంపీడీవో ఉమాసుందరి, ఏపీఎం సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సీహెచ్ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం రాము

కంచిలి: రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలు ఆర్థిక ప్రగతి సాధించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల కోసం అనేక పథకాలు అందజేస్తూ సీఎం అండగా నిలుస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. మహిళలకు గౌరవం ఇచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం సీఎం



వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, నేతలు ఇప్పిలి కృష్ణారావు, లడ్డుకేశవ పాత్రో, నర్తు నరేంద్రయాదవ్, తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో ఆర్థికాభివృద్ధి

మందస: వైఎస్సార్ ఆసరాతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆకాంక్షించారు. మండలంలోని పలు పంచాయతీల్లో వైఎస్సార్ ఆసరా సంబరాలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు చెరుకుపల్లి యల్లమ్మ, రట్టి సరస్వతి, ఎంపీటీసీలు కంచి బెహరా, మట్ట లక్ష్మమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీహెచ్ లక్ష్మణమూర్తి, ఆర్.లింగయ్య, మట్ట షణ్ముఖరావు, కొండల ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పలాస: వైఎస్సార్ ఆసరా మూడో విడత నిధులు విడుదల చేయడంతో మండలంలోని అల్లుకోల గ్రామంలో డ్వాక్రా మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దువ్వాడ వామాక్షి, ఏపీఎం మల్లేశు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: ఆసరా పథకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం కెల్లి రాము ఆకాంక్షించారు. మండలంలోని తిలారు, యలమంచిలి గ్రామాల్లో ఆసరా పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీసీలు బిర్లంగి రామకృష్ణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తోందని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని వజ్రపుకొత్తూరు, చినవంక, బైపల్లి తదితర గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో డొంక ఉషారాణి, మడ్డు పరమేశ్వరి, పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళా సంక్షేమం సాధ్యమని రెయ్యిపాడు సర్పంచ్ బి.ధర్మారావు, సచివాలయ కన్వీనర్ మద్దిల హరినారాయణ అన్నారు. గ్రామంలో ఆసరా సంబరాలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.



పలాస: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: రెయ్యిపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కంచిలి: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



మందస: మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ఇచ్ఛాపురం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా జీరో వేస్ట్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి మహిళా సంఘాల సభ్యులతో కలిసి స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు బచ్చు జగన్, సాలిన ఢిల్లి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఉత్సవ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నూతన కార్యవర్గం ఎన్నిక

టెక్కలి: వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ టెక్కలి బ్రాంచి నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచి అధ్యక్షునిగా ఆర్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఎ.జోగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.దేవి తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం డీఈఈ వీపీ రాజశేఖర్ చేతుల మీదుగా కార్యవర్గం నియామక పత్రాలు అందుకున్నారు.



నియామక పత్రాలు అందుకుంటున్న కార్యవర్గ సభ్యులు

తక్షణ సాయం అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని డోకులపాడు గ్రామానికి చెందిన మదనాల నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయనకు మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి చేతులమీదుగా మృతుని కుటుంబానికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదవరాజు, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు వై.పాపారావు, రామూర్తినాయుడు, బి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



తక్షణ సాయం అందజేస్తున్న దృశ్యం

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వజ్రపుకొత్తూరు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో డి.శార్వాణి అన్నారు. మండలంలోని మంచినీళ్లపేట గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయుడు అంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని సీడీపీవో పురాణం నాగరాణి అన్నారు. ఇచ్ఛాపురం రూరల్ మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ అధ్వర్యంలో డొంకూరు, కేదారిపురం గ్రామాల్లో పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్‌లు బుడ్డ ముఖలింగం, నీలాపు సారధి రెడ్డి, బుడ్డ కల్యాణ్, దున్న జానకిరావు, సూపర్‌వైజర్ ఆర్.నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని బొగాబెణి అంగన్‌వాడీ కేంద్రం వద్ద పంచాయతీ పరిధిలోని గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ తిరుపతి, మహిళా పోలీసు రూప, అంగన్‌వాడీ కార్యకర్తలు కుణితి పుష్ప, బొండాడ కేశమ్మ, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: అవగాహన కల్పిస్తున్న సీడీపీవో శార్వాణి

అంగన్‌వాడీ నిర్మాణానికి శంకుస్థాపన



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండలంలోని కొన్నాయిపుట్టుగ పంచాయతీ పరిధి దొళాయిపుట్టుగ గ్రామంలో రూ.16 లక్షల నిధులతో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్, ఇప్పిలి కృష్ణారావు, లడ్డుకేశవపాత్రో, భైరవి సాహు, రూపచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ గురుప్రసాద్ హెచ్చరించారు. పట్టణంలోని వైఎస్సార్ కల్యాణ మండపం వెనుక ఉన్న విలేకరుల కాలనీలో ఆక్రమణలను బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని పాతరోడ్డు, 237 సర్వే నంబర్ గల పంట కాలువ పోరంబోకు స్థలాల్లో ఆక్రమణలు జరిగినట్లు గుర్తించి తొలగించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ శంకర్‌రావు, ఆర్ఐ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

కోటబొమ్మాళి: స్థానిక 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈ రాజశేఖర్, ఏఈ బీవీ సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా కోటబొమ్మాళి, కొత్తపేట, పాకివలస, జర్జంగి, విశ్వనాథపురం, అక్కయ్యవలస, గుంజిలోవ, శ్రీజగన్నాథపురం గ్రామాలతో పాటు ఈ ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమలు, ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

బొడ్డపాడు ప్రజలు కార్యదీక్షాపరులు

- మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస: మండలంలో బొడ్డపాడు గ్రామంలోని ప్రజలు కార్యదీక్షాపరులని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గ్రామంలో కాశీబుగ్గ టౌను పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్, బాల్ బాడ్మింటన్ పోటీలను బుధవారం నిర్వహించారు. అలాగే ప్రత్యేక వైద్య శిబిరం చేపట్టారు. శ్రీకాకుళం కిమ్స్ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు డాక్టర్ రమణ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సతీష్ తదితరులు 250 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ.. బొడ్డపాడులో చేపట్టిన కార్యక్రమాలు విజయవంతమవుతాయన్నారు. ఇక్కడి యువకులు అన్నివిధాలుగా సహకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, మందస ఎంపీపీ డొక్కర దానయ్య, మున్సిపల్ కౌన్సిలర్ శిష్టు గోపి, చింతాడ మాధవరావు, బొడ్డు సుధాకర్, కొర్ల సంతోష్, ఎం.ఎన్ మూర్తి, కాశీబుగ్గ డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ శ్రీనివాసరావు, యాంకర్ బాబ్జీ మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

ఆశీల వేలంపాట ఖరారు

టెక్కలి: మేజరు పంచాయతీలో వివిధ ఆశీల వసూళ్లకు సంబంధించిన వేలంపాట ఖరారైంది. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొండేల సుజాత, ఇన్‌చార్జి ఈవో కె.వినోద్ సమక్షంలో బుధవారం వేలంపాట నిర్వహించారు. దీనిలో భాగంగా రోజువారీ మార్కెట్ ఆశీల వసూళ్లకు సంబంధించి 20 మంది వేలంపాటలో పాల్గొన్నారు. వారిలో జీరు వెంకటరెడ్డి అనేవ్యక్తి రూ.10.15 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నాడు. అయితే గతేడాది ఇదే ఆశీల వసూళ్ల వేలంపాట రూ.11 లక్షలకు పలికింది. దీంతో వేలంపాటలో పాల్గొన్నవారు సిండికేట్‌గా మారి తక్కువ ధరకే వచ్చేటట్లు కుమ్మక్కయ్యారని స్థానికులు అనుకుంటున్నారు. అలాగే పట్టణానికి చెందిన జోగి ధర్మారావు రూ.1,50,100లకు కమేళా హక్కులను సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా పంచాయతీ ఆశీల వేలంపాట జరుగుతున్న సమయంలో వేలంపాటదారుల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకోవడంతో, అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకొని సద్దుమనిగించారు.



వేలంలో పాటదారుల మధ్య వాగ్వాదాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంతబొమ్మాళి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాలతలగాం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పాలన సాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ నక్కట్ల అప్పన్న, ఎంపీటీసీ ఎ.అరుణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

ఇంటర్వ్యూకు 21 మంది హాజరు

టెక్కలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల ఇంటర్వ్యూలకు డివిజన్ పరిధిలో 21 మంది అభ్యర్థులు హాజరయ్యారు. టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో టెక్కలి, నరసన్నపేట, కోటబొమ్మాళి, హిరమండలం మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

సంక్షిప్తంగా...

ఎమ్మెల్సీ నర్తుకు శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ నర్తుకు శుభాకాంక్షలు చెబుతున్న వైద్యాధికారులు, సిబ్బంది

కవిటి: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్తు రామారావును ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు బుధవారం కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

నందిగాం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం యార్నగుల హరిబాబు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలు వినియోగించుకొని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, ఎంఈవో జి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. అలాగే లఖిదాసుపురం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వపు విద్యార్థి గున్న అజయ్ జ్ఞాపకార్థం అతని మిత్రులు పదో తరగతి పరీక్ష సామాగ్రి అందజేశారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

కవిటి: మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌ను సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు అమరావతిలోని కళాశాల విద్యా కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

సజావుగా సర్వసభ్య సమావేశం

కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రోణంకి ఉమ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్, జయ్యన్నపేట సర్పంచ్ బలగ సూర్యారావు, యలమంచిలి ఎంపీటీసీ హెచ్.గోవిందరావు, ఎంపీటీసీ దుంగ శిమ్మన్న, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి ప్రాధాన్యం

కంచిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాడుపూడి గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలో కాశీమాత గ్రూప్ సభ్యులకు 40 శాతం సబ్సిడీతో రూ.15 లక్షల విలువ గల ట్రాక్టర్, 3 రొటేవేటర్లు, ట్రక్‌లను బుధవారం ప్రారంభించారు.

ప్రణాళికబద్ధంగా చదివితే విజయం

ఇచ్ఛాపురం రూరల్: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే విజయం సాధించవచ్చని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని కె.శాసనాం, కొళిగాం ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కారంగి త్రినాథ్, సంతోష్ మండలా, లోపింటి దీనబంధురెడ్డి, హెచ్‌ఎం ఎ.చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాతటెక్కలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎల్.అఖిల్ సాయి, వంక మౌనిక, కోడ. ధనలక్ష్మిలను పాఠశాలలో బుధవారం అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలక శ్రీనువాసరావు, సచివాలయ కన్వీనర్ దాసరి దానయ్య, పాఠశాల హెచ్‌ఎం పద్మనాభరావు, మాజీ ఎంపీపీ మల్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.